
సాక్షి పల్నాడు

బుధవారం । 1 । మే । 2024



పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం: ఫిరంగిపురం తూర్పుబజారులోని పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉదయాన్నే పంచామృతాలతో అభిషేకాలు చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 505.10 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ఘనంగా హరిద్ర శృంగారార్చన



పిట్టలవానిపాలెం: చందోలులోని శ్రీ బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగారార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని మహా గౌరీదేవిగా అలంకరించారు.

న్యూస్‌రీల్

రేపు మెగా జాబ్ మేళా



గుంటూరుఎడ్యుకేషన్: సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య–కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్నోవ్ సోర్స్ పాల్గొంటున్న జాబ్‌మేళాకు 2022, 2023, 2024 బ్యాచ్‌లకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. ఏ కళాశాలకు చెందిన విద్యార్థులైనా ఉదయం 10 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు జరిగే జాబ్‌మేళాకు తమ సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలతో నేరుగా రావాలని తెలిపారు. నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో కళాశాల కమిటీ సభ్యుడు సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో సచివాలయ ఉద్యోగిని



తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఉండవల్లి సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ పావని టీడీపీ నాయకులతో కలసి మంగళవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా ప్రకారం ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసింది. ఈ విషయమై కమిషనర్ నిర్మల్‌కుమార్‌ను వివరణ కోరగా విషయం మా దృష్టిలో లేదని, సచివాలయ, కార్పొరేషన్ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు విచారణలో తేలితే వారిపై ఎన్నికల కమిషన్‌కు సమాచారం ఇచ్చి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉండవల్లిలో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

స్ట్రాంగ్‌రూమ్‌లు పరిశీలన



నరసరావుపేటరూరల్: మండలంలోని కాకాని గ్రామ సమీపంలో గల జేఎన్‌టీయూలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మంగళవారం పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మకం, సాధారణం అనే మూడు విధాలుగా గ్రామాలను విభజించి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, రూరల్ సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేటి నుంచి సమ్మర్ క్రికెట్ క్యాంప్

గుంటూరు వెస్ట్ (క్రీడలు): జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఈ నెల 30 వరకు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు కొనసాగుతుందని జిల్లా కార్యదర్శి దాసరి రమేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపును స్థానిక అరండల్‌పేటలోని మాజేటి గురవ్య హైస్కూల్లో ఏర్పాటు చేశామన్నారు. 7 నుంచి 12 సంవత్సరాల బాలబాలికలు ఈ క్రికెట్ క్యాంపునకు హాజరుకావొచ్చని తెలిపారు. వైట్ డ్రెస్‌తోపాటు, సొంత కిట్ బ్యాగ్ ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 94408 53143 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

యార్డులో 95,529 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 95,529 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 88,660 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.18,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 60,263 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి తెలిపారు.

ప్రచార పర్వం







నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ప్రచార పర్వం ఊపందుకుంది. నరసరావుపేట, చిలకలూరిపేట, పెదకూరపాడు నియోజకవర్గాలలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలోని 29వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. దోసెలు వేసి ఓటర్లను ఆకర్షించారు. చిలకలూరిపేట పట్టణంలోని 25వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహరనాయుడు ప్రచారం నిర్వహించారు. రచ్చబండపై కూర్చుని ఓటర్లతో ముచ్చటించారు. పెదకూరపాడు మండలం లింగంగుంట్లలో ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

నాడు నిరుద్యోగులు...
నేడు యజమానులు

- ప్రభుత్వ ప్రోత్సాహంతో రాణిస్తున్న యువత
- పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందుతున్న నిరుద్యోగులు
- మరికొంత మందికి ఉపాధి

దాచేపల్లి: ప్రభుత్వ ప్రోత్సాహంతో యువత అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. చదువుకుని ఉద్యోగాలు రాని యువత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందడుగు వేస్తున్నారు. గురజాల నియోజకవర్గం పరిధిలో యువతను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుండటంతో క్వారీలకు, సున్నపురాయి పరిశ్రమలకు యజమానులుగా ఎదుగుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయకుండా మోసం చేస్తే... వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో యువతకు లభిస్తున్న ప్రోత్సాహం వారు జీవితంలో స్థిరపడేందుకు దోహదపడుతుంది. క్వారీలు, సున్నపు పరిశ్రమలకు యువత యజమానులు కావటం వలన స్థానికులకు చేతినిండా పని దొరుకుతుంది. గురజాల నియోజకవర్గం పరిధిలో సున్నపురాయి క్వారీలకు.. చిప్స్ అండ్ ఫల్వరైజ్ పరిశ్రమలు ఎక్కువగా స్థాపించటంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వందల సంఖ్యలో కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.

ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.



దాచేపల్లిలోని సున్నపురాయి క్వారీ

అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉన్న సిమెంట్ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించారు. ఉద్యోగ అవకాశాలు లేని మరికొంతమంది నిరుద్యోగ యువతకు వారి ఆలోచనలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా సున్నపురాయి గనులు లీజుకు ఇప్పించారు. దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం మండలాల పరిధిలో సున్నపురాయి గనులు అధికంగా ఉండటంతో ప్రభుత్వం నుంచి లీజులను ఎక్కువగా యువతకి ఇప్పించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎనిమిది మాత్రమే సున్నపురాయి క్వారీలకు లీజులు ఉండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 67 కొత్త లీజులను ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెప్పించారు. లీజులు పొందిన వారిలో వడ్డెర్లు, ఎస్సీలు అధికంగా ఉన్నారు. లీజులు పొందిన యువత గతంలో సున్నపురాయి క్వారీల్లో పనులు చేసుకుని జీవనం సాగించేవారు కూడా ఉన్నారు. దాచేపల్లి నగర పంచాయతీలో పారిశ్రామికవాడలో కొత్తగా 15కిపైగా చిప్స్, ఫల్వరైజ్ మిల్లులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నిర్మాణాలు జరిగాయి. వీటిల్లో ఎక్కువగా యువతే యజమానులుగా ఉన్నారు. మిల్లుల నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుండటంతో మిల్లులు నిర్మించేందుకు యువత ఆసక్తి చూపించారు. ఒక్కో మిల్లు నిర్మాణానికి రూ.1.30కోట్ల వరకు ఖర్చు అవుతుండగా వాటిల్లో ఎస్సీ, ఎస్టీలకు 45శాతం మేర సబ్సిడీని ప్రభుత్వమే ఇస్తుంది. సున్నపురాయి క్వారీల్లో తీసిన తెల్లరాయిని మిల్లులకు తీసుకువచ్చి అక్కడ పౌడర్‌గా తయారు చేసి చెన్నై, హైదరాబాద్, బెంగళూరుకి ఎగుమతి చేస్తుంటారు.

పారిశ్రామిక రంగంలో అడుగులు వేస్తున్నాం



ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేను నిరుద్యోగిని. ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి తెలుసుకుని చిప్స్, ఫల్వరైజ్ మిల్లును కట్టించాం. సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్నా. మిల్లు నిర్మాణానికి అయిన పెట్టుబడిలో ప్రభుత్వం 45శాతం సబ్సిడీ ఇచ్చింది. ప్రభుత్వం సబ్సిడీ రూపంలో సాయం చేస్తుండటంతో నా దగ్గర ఉన్న కొద్దిపాటి డబ్బులతోపాటుగా బ్యాంక్ రుణం తీసుకుని మిల్లు కట్టాను. పేదలు కూడా పారిశ్రామికరంగంలో రాణించేలా ప్రభుత్వ ప్రోత్సాహం అందించటం అదృష్టంగా భావిస్తున్నా.

–బొంతా అలెగ్జాండర్, సున్నపుమిల్లు

ప్రభుత్వ ప్రోత్సాహంతో యజమాని అయ్యా...



ప్రభుత్వ ప్రోత్సాహం నన్ను క్వారీకి యజమానిని చేసింది. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నేను సెంట్రింగ్, సున్నపురాయి క్వారీలో కూలి పనులు చేసుకుని కొంతకాలం జీవనం సాగించా. మా కుటుంబ సభ్యులు, బంధువులంతా క్వారీ పనులకు వెళ్తారు. వడియరాజులకు క్వారీలు కేటాయిస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పటంతో లీజుకి దరఖాస్తు చేసుకున్నాం. నాతోపాటు మరికొంతమంది దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే కాసు మా వెంట వచ్చి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు వచ్చేలా చేశారు. నాకు లీజుకి ఇచ్చిన క్వారీలో 90 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. క్వారీలకు యజమానులను చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది.

–బత్తుల బయ్యన్న, క్వారీ యజమాని

'గురుకులం'లో ప్రతిభా పరిమళం

- టెన్త్‌లో బాలికల గురుకులంలో 92 శాతం ఫలితాలు
- బాలుర గురుకులంలో 83.3 శాతం ఫలితాలు
- 13 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు
- రికార్డు సృష్టించిన రెండు గురుకులాలు



బి.అనిల్‌కుమార్(546)



పి.దేవకరుణ(563)

సత్తెనపల్లి: పదో తరగతిలో గురుకుల పాఠశాలల బాల, బాలికలు అద్భుతమైన ప్రగతి సాధించారు. కార్పొరేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులకు దీటుగా సత్తా చాటారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసి కార్పొరేట్‌కు ప్రాధాన్యమిస్తే ... నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాల్లో కోట్లాది రూపాయలతో సకల సౌకర్యాలు కల్పించింది. అత్యున్నత ప్రమాణాలతో బోధనకు ప్రాధాన్యమించింది. విద్యార్థులు వాటిని వినియోగించుకొని ప్రతిభ కనబరిచారు. సత్తెనపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలలో 83.3 శాతం ఉత్తీర్ణత సాధించగా .. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల 92 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఆ వివరాలు ఇలా.. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలురు గురుకులం నుంచి పదో తరగతి పరీక్షలకు 54 మంది విద్యార్థులు హాజరుకాగా 45 మంది ఉత్తీర్ణులయ్యారు. 83.3 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 27 మంది, సెకండ్ క్లాస్‌లో 17 మంది, థర్డ్ క్లాస్‌లో ఒకరు ఉత్తీర్ణులయ్యారు. 500కి పైగా ఐదుగురు విద్యార్థులు మార్కులు సాధించారు. వారిలో బీ.అనిల్ కుమార్ నాయక్ 546, జే.కార్తీక్ 529, పి.విజయ్ 527, ఎస్.ద్వర్షిత్ 526, కె.రాజు 515 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓ.జాన్సన్ ప్రత్యేకంగా అభినందించారు. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులం నుంచి పదో తరగతి పరీక్షలకు 75 మంది బాలికలు హాజరయ్యారు. 69 మంది ఉత్తీర్ణులయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 54 మంది, సెకండ్ క్లాస్‌లో 10 మంది, థర్డ్ క్లాస్ ఐదుగురు ఉత్తీర్ణులయ్యారు. 500కి పైగా మార్కులు ఎనిమిది మంది బాలికలు సాధించారు. వారిలో పి.దేవ కరుణ 563, ఎం.లక్ష్మీ వైష్ణవి 534, జి.మానస 534, ఎమ్.అర్చన 525, ఆర్.శైలజ 515, బి. ఆదిలక్ష్మి 513, ఆర్.అనూష 506, టి.మహాలక్ష్మి –500 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శైలజ ప్రత్యేకంగా అభినందించారు.

వైఎస్సార్ సీపీ గెలుపుతోనే అభివృద్ధి

- ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పీఆర్కే
- కండ్లకుంటలో అభ్యర్థులకు ఘన స్వాగతం
- హారతులు ఇచ్చి దీవించిన మహిళలు



కండ్లకుంటలో అనిల్‌కుమార్ యాదవ్, పీఆర్కేలను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

వెల్దుర్తి: అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కొత్తపుల్లారెడ్డి గూడెం, కండ్లకుంట గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో మహిళలు హారతులు పట్టారు. గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. బాణసంచా కాల్చారు. గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. చేసే పనులే మేనిఫెస్టోలో పెట్టి వాటిని అమలు చేసేందుకు జగన్ నిత్యం కష్టపడుతున్నారన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు 2014 ఎన్నికలకు ముందు అమలుకునోచని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. బీజేపీ, జనసేనతో కూటమి ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసేందుకు మరోమారు మోసపూరిత మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. హామీలు ఇవ్వటంలో చంద్రబాబు దిట్ట అన్నారు. ప్రజలను మోసగించటం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. ఇప్పుడొస్తున్న పథకాలన్నీ మళ్లీ రావాలంటే సీఎం జగన్‌కు మద్దతిచ్చి వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కేతావత్ బాలునాయక్, పెద మల్లుస్వామి, మర్రి శ్రీను, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు పిన్నెల్లి వెంకటరెడ్డి, బూడిద వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నెల్లి వెంకట లక్ష్మారెడ్డి, పాండు నాయక్, ఈడెబోయిన వెంకయ్య, తంగిరాల శివారెడ్డి, జిడ్డు కోటేశ్వరరావు, మోదుగుల వెంకటరెడ్డి తదితరులున్నారు.

కొండపాటూరు జనసంద్రం



శిడిమానుకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

- భక్తుల కొంగుబంగారం కొండపాటూరు పోలేరమ్మ తల్లి
- అమ్మవారి దర్శనానికి రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

కొండపాటూరు(కాకుమాను): భక్తుల కొంగు బంగారం జగజ్జనని, కోరిన కోర్కెలు తీర్చే తల్లి శ్రీ కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం వైభవంగా కనులపండువగా జరిగింది. ఉదయాన్నే అమ్మవారిని పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎండల దృష్ట్యా దేవాలయానికి ఇరువైపులా ఏర్పాట్లు చేసి అమ్మవారి దర్శించుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా శిడిమాను..

తిరునాళ్ల మహోత్సవంలో ప్రధాన ఘట్టం శిడిమాను. ఒక పెద్ద దూలానికి చివరి భాగాన ఒక ఇనుప బోను ఏర్పాటు చేసి అందులో ఒక శిడిపోతును ఏర్పాటు చేశారు. శిడిమానుకు రైతులు పండించిన వివిధ రకాల పంటలను కట్టి తమను చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. శిడిమాను బయలుదేరే సమయంలో అమ్మ వారి స్వరూపంగా భావించే శిడిపోతుపైకి భక్తులు జీడికాయలు విసురుతారు. ఆ కాయలు బోనులో ఉన్న మేకపోతుకు తాకితే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అనంతరం శిడిమానుకు గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్
- మతుకుమల్లిలో పోలింగ్ కేంద్రం పరిశీలన



శావల్యాపురం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని జిల్లా ఎస్పీ గరికపాటి బిందుమాధవ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. మంగళవారం శావల్యాపురం మండలం వేల్పూరు, పోట్లూరు, కొత్తలూరు, మతుకుమల్లి, కారుమంచి గ్రామాల్లో ఎస్పీ పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. ఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ వి.సత్యనారాయణవర్మ, వినుకొండరూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ చల్లా సురేష్ ఉన్నారు.

2004లో పేట ఓటర్ల విలక్షణ తీర్పు

- 13 సార్లు జరిగిన ఎన్నికలు
- ఒకసారి స్వతంత్ర అభ్యర్థి విజయం



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

నాదెండ్ల: ప్రతి ఎన్నికలోనూ ఏదో ఒక రాజకీయపార్టీ అభ్యర్థికి పట్టం కట్టే చిలకలూరిపేట ఓటర్లు 2004లో మాత్రం స్వతంత్ర అభ్యర్థిని గెలిపించి విలక్షణ తీర్పు ఇచ్చారు. చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం 1951లో ఏర్పడింది. నాటి నుంచి ఇప్పటి వరకూ పదమూడు సార్లు ఎన్నికలు జరిగాయి. ఒకే ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థి మర్రి రాజశేఖర్ విజయం సాధించటం ఒక రికార్డు. 1952లో జరిగిన మొదటిసారి ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కరణం రంగారావు విజయం సాధించారు. 1967లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థి కందిమళ్ల బుచ్చయ్య, 1972లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొబ్బాల సత్యనారాయణ, 1978లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య, 1983లో టీడీపీ అభ్యర్థి కాజా కృష్ణమూర్తి, 1985లో కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య, 1989లో టీడీపీ అభ్యర్థి కందిమళ్ల జయమ్మ, 1994లో కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య, 1999లో టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య మృతితో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఆయన అల్లుడైన మర్రి రాజశేఖర్ వ్యవహరించారు. 2004 ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీ టికెట్ మర్రి రాజశేఖర్‌దే అని భావించినా, చివరి క్షణంలో కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు తెరచాటు వ్యవహారం నడిపి మర్రి రాజశేఖర్‌కు టికెట్ దక్కకుండా అడ్డుకున్నారు. 2004లో కాంగ్రెస్ టికెట్‌ను మల్లాది శివన్నారాయణకు కేటాయించారు. దీంతో ప్రజల మద్దతుతో మర్రి రాజశేఖర్ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. రైలింజన్ గుర్తుపై టీడీపీ, కాంగ్రెస్‌లను మట్టికరిపించి 212 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పట్లో చిలకలూరిపేట నియోజకవర్గంలో సోమేపల్లి కుటుంబంపై ఉన్న అభిమానాన్ని ఓటర్లు కనబర్చారు. 2009, 2014లో టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, 2019లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విడదల రజిని విజయం సాధించారు.

క్లుప్తంగా

విద్యార్థి ఉత్తమ జీవితానికి దిక్సూచి విద్య

- పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి
- ఘనంగా మద్దిరాల నవోదయ విద్యాలయం వార్షికోత్సవం



చిలకలూరిపేట టౌన్ : విద్యార్థి ఉత్తమ జీవితానికి దిక్సూచి విద్య ఒక్కటేనని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి చెప్పారు. రూరల్ మండలంలోని మద్దిరాల గ్రామంలో పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ చదువు సంస్కారాన్ని నేర్పించి, విజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విద్యాలయ ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు 2023-24 విద్యా సంవత్సర ప్రగతి వివరాలను తెలిపారు. మరో అతిథి చిలకలూరిపేట ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ లింగయ్య చౌదరి, పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. వార్షిక వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం

జాతీయ ఓసీ సంఘం అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి



వినుకొండ(నూజెండ్ల): దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని జాతీయ ఓసీ సంఘం అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఓసీ సంఘం అధ్యక్షులు జి.గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అర్హులైన అగ్రవర్ణాల పేదలకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌దే అన్నారు. గడిచిన 58 నెలల కాలంలో రూ.2.57లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరన్నారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీ రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పే ప్రసక్తే లేదు

- చేసేదే ప్రజలకు చెపుతాం
- విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తాం
- చంద్రబాబులా మాయమాటలు చెప్పలేం
- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



కూరగాయలు అమ్ముకునే మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: ప్రజలకు ఇచ్చిన మాట తప్పే ప్రసక్తేలేదని, మేము ఏదైతే చేయగలుగుతామో అదే ప్రజలకు చెప్పి చేసి చూపిస్తామని గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 5,6 వార్డులు, కొత్తూరు, మాదినపాడు గ్రామాల్లో ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే కాసు చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కాసుకి ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ చంద్రబాబు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర బడ్జెట్ దృష్టిలో పెట్టుకుని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేయగలిగేవి మాత్రమే మేనిఫెస్టో రూపంలో ప్రజలకు వివరించారని, జగనన్న ప్రకటించిన మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఆమోదించారని చెప్పారు. అధికారంలోకి రావడం కోసం మళ్లీ మోసపూరితమైన హామీలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు మాయకూటమికి ఓటు వేస్తే ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలన్నీ రద్దు చేస్తారని, జగనన్నకి ఓటు వేస్తే ఈ పథకాలన్నీ కొనసాగించటంతో పాటు మరింత సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే కాసు చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కందుల జాను, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, సర్పంచ్‌లు అనుముల అంజిరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనునాయక్, నరసింహరావు, ఎంపీటీసీ నంద్యాల వీరారెడ్డి, నాయకులు దాచేపల్లి సైదారావు, మర్రెబోయిన మహేష్‌యాదవ్, మునగా శ్రీనివాసరావు, కల్లూరి లింగయ్య యాదవ్, శిల్పి సుభానీ, అనుముల రామిరెడ్డి, రాగి సైదులు, ఐలాపురం నరసింహరావు, చింతల దానియేలు, నరసింహనాయక్ పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

- రెండోసారి సీఎంగా జగన్ రావడం తథ్యం
- చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మరు
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



తేరాలలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి : నమ్మకానికి ప్రతీక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తేరాల, పోలేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐఈఆర్కే మాట్లాడుతూ సీఎం జగన్ నోటి వెంట ఒక మాట వస్తే అమలు చేయాలన్న బాధ్యత గల వ్యక్తి అన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ సీట్లతో పాటు, పార్లమెంట్ స్థానాలు క్లీన్ స్వీప్ కావటం ఖాయమన్నారు. 2024 వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేయకలిగిందే ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో ప్రకటించిన 2019 మేనిఫెస్టోలో నవరత్నాలను అమలు చేసిన విధానం ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. నేడు తెలుగుదేశం నేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో కేవలం ఓట్లను దండుకోవటానికి, ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసగించటానికి సిద్ధమయ్యారని విమర్శించారు. చిత్తశుద్ధి లేని ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తేరాల, పోలేపల్లి గ్రామాలలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధిని గణాంకాలతో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, వైస్ ఎంపీపీలు ఊరిబిండి యేగయ్య, చల్లా శ్రీనివాస్, సర్పంచ్‌లు చౌకాల బ్రహ్మయ్య, దేశం శ్రీనివాసరెడ్డి, యార్డు డైరెక్టర్‌లు కపలవాయి సూర్యనారాయణ, చింతా నరసింహారావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కటకం చిన వెంకటయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, పార్టీ యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, పుచ్చకాయల కొండలు, పుచ్చకాయల రామకృష్ణ, సింగం శ్రీనివాసరావు, గౌరెడ్డి వెంకటరెడ్డి, పాలవాయి అంజిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను సంతోషంగా ఉంచాలి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

- ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు డాక్టర్ అనిల్, డాక్టర్ గోపిరెడ్డి
- కోటప్పకొండలో బ్రాహ్మణుల కమ్యూనిటీ హాలుకు సహకరిస్తాం

నరసరావుపేట: సమాజంలో బ్రాహ్మణులు సత్యశీలురని, వారిని సంతోషంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సత్తెనపల్లి బస్టాండ్ సెంటర్‌లోని వాసవీ కల్యాణ మండపంలో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డాక్టర్ అనిల్ మాట్లాడుతూ తాను ఇప్పటికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, తన నియోజకవర్గంలో బ్రాహ్మణులకు చేతనైనంత సహాయం చేశానని తెలిపారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం రోజున 108మంది బ్రాహ్మణులకు నిత్యావసర వస్తువులు అందజేయటం గత ఆరేళ్ల నుంచి చేస్తున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా తనపై అనేక ప్రేమాభిమానాలు చూపారని, ఇప్పుడు అధికారంలో ఉండగా తనకు అవకాశం ఉన్నంత వరకు వారికి సహాయం చేశామన్నారు. ఇప్పటికి 40మంది ఇళ్లపట్టాలు అందచేశామని, మిగతా వారికి కూడా ప్రభుత్వం ఏర్పడగానే అందచేస్తామన్నారు. కోటప్పకొండలో బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని కేటాయిస్తామని, నిర్మాణానికి కావాల్సిన నిధులు ఎంపీ సహకారంతో తీసుకుందామన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, బ్రాహ్మణ సంఘ నాయకులు దుర్గాబాబు, ముత్తనపల్లి ప్రసాదు, రంఘావఝ్ఝల సుబ్రమణ్యం, డాక్యుమెంట్ రైటర్ పిల్లుట్ల వెంకట రమణమూర్తి, కేపీ రంగారావు, పత్రి అనిల్‌కుమార్, డాక్టర్ అయ్యంగార్ పాల్గొన్నారు.

మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధం

అంబటి, అనిల్‌కుమార్‌యాదవ్‌కు నకరికల్లులో బ్రహ్మరథం



నకరికల్లు: పేదప్రజల ఇంటికి పథకాలు చేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నకరికల్లు, రూపెనగుంట్ల గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల గుండా పాతూరు వరకు ప్రచారం సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీబాషా, సర్పంచ్ పరసా అంజమ్మ, ఎంపీటీసి సభ్యులు షేక్.హుస్సేన్‌బి సలీల్, బైరెడ్డి ధనలక్ష్మి, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌బాషా, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ నన్నేసా, బీసీ విభాగం అధ్యక్షుడు కోసంకి ఆదినారాయణ, ఆయాగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటెయ్యండి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు



ఎన్నికల ప్రచారంలో పార్టీశ్రేణులతో కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు కోరారు. పట్టణంలోని 25వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వార్డు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కావటికి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తొలి ఏడాదిలోనే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజల ఇంటి ముంగిటకే చేరవేసిన విషయాన్ని గుర్తు చేశారు మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి, దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్య పథకాలు విద్యార్థులకు వరంగా మారాయని చెప్పారు. మనబడి నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడమే కాకుండా 1 వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమం, జగనన్న విద్యాకానుక, బైజూస్ ట్యాబులు, జగనన్న గోరుముద్ద వంటి కార్యక్రమాలతో పాఠశాల విద్యావ్యవస్థకు కొత్తరూపు తీసుకువచ్చారన్నారు. ప్రజలకు 24 గంటలు వైద్య అందుబాటులో ఉండేలా గ్రామాల్లో, పట్టణాల్లో వైయస్సార్ వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాలతో వారానికోసారి నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కలిగించడానికి వైఎస్ఆర్ చేయూత పథకం, సున్నావడ్డీ, రుణమాఫీ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. రైతుల సంక్షేమానికి గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నారు. ప్రతి ఏటా రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయంగా రూ.13,500 అందిస్తోందని, ఇన్ని సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగించాలంటే మరోసారి జగనన్నకు అండగా ఉండి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు తలహాఖాన్, పార్టీ వార్డు ఇన్‌చార్జి రాఘవ, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కారెంపూడి: స్థానిక ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి వేణుగోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 30, 6వ తరగతిలో 25, 7వ తరగతిలో 07, 8వ తరగతిలో 20, 9వ తరగతిలో 18 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. మే నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, రేషన్ కార్డు జిరాక్స్‌లతో పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు ఎక్కువగా వస్తే లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

బాలికల గురుకులంలో : అలాగే ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో కూడా ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వి రమేష్ తెలిపారు. 5వ తరగతిలో 25, 6వ తరగతిలో 26, 7వ తరగతిలో 11, 8వ తరగతిలో 04, 9వ తరగతిలో 10 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. కుల ధృవీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాఠశాలకు వచ్చి మే 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు. రిజర్వేషన్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందని,ఎక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

కారెంపూడి: మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అందరికీ పేరు పేరునా అభినందనలు తెలిపారు. పార్టీ ఎల్లవేళలా అందరికి అండగా ఉంటుందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న అందరికీ ప్రభుత్వ విప్ పీఆర్కే అభినందనలు తెలిపారు. పార్టీలు, కులాలు, మతాలకతీతంగా ఏపీలో ప్రతి గడపకు లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాంటి మంచి పాలనను తెచ్చుకునేందుకు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వాస్తవాలను గమనించి ప్రజలు మరోసారి జగన్నను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని, పార్టీ కేడర్ కూడా ఆ దిశగా ఉత్సాహంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, పార్టీ నాయకులు జవ్వాజి బాలరాజు, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, జయరావు, తోడేటి సుబ్బారావు పాల్గొన్నారు.

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం ఏ్ఎడబొల్లాపల్లి మండలం పలుకూరు పంచాయతీ పరిధిలోని యర్రవేణి చెంచుకాలనీ నుంచి 50కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరి జ్రీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల నగదు జమ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో చేరిన అమరావతి టీడీపీ కార్యకర్తలు

అమరావతి: సీఎం జగన్‌మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధికి పథకాలకు ఆకర్షితులై అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యా లయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు 10కుటుంబాల వారికి కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అందించామన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

పిడుగురాళ్ల: టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి జానపాడు గ్రామానికి చెందిన కార్యకర్తలు పట్టణ సమీపంలోని పల్నాడు ఓయాసిస్‌లో మంగళవారం చేరారు. చింతలపూడి శ్రీనివాసరావు, డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జానపాడు గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింతలపూడి శ్రీనివాసరావు, డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌తో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 35 కుటుంబాలు చేరిక

నరసరావుపేట: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న నేత వెంట మేము ఉంటామని టీడీపీ నుంచి తమ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ పరిధిలోని శివ సంజీవయ్యనగర్ నుండి 10 కుటుంబాలు, శ్రీనివాస గిరిజన కాలనీకి చెందిన 25 కుటుంబాలు నేడు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈసందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరటం చాలా సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, నాయకులు పాలు పాల్గొన్నారు.



టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న నంబూరు శంకరరావు



పార్టీలో చేరినవారితో బొల్లా బ్రహ్మనాయుడు